*1*

### అపొస్తలుడైన పౌలు

# ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక

ఈ పత్రికను కూడా అపొస్తలుడైన పౌలే వ్రాసాడు. అపొస్తలుడైన పౌలు రోమాలో సువార్త విస్తరణను గూర్చి ఫిలిప్పీయులకు తెలియజేస్తూ ఈ పత్రిక రాసాడు. ఫిలిప్పీయులు వినయమనస్సు, ఐకమత్యమును కలిగి, వారు ఒకరినొకరు ప్రభువు కృపలో బలపర్చుకొనుచూ ఉండాలని ఈ పత్రిక ద్వారా తెలియపరిచాడు. పౌలు సేవలో ఫిలిప్పీయులు అందించిన ఆర్థిక సహాయం నిమిత్తం వారికి కృతజ్ఞతలు తెలియజేసాడు. ఈ పత్రికను పౌలు రోమా చెరసాలలో ఉన్నప్పుడు రాసి వుండవచ్చునని బైబిలు పండితుల అభిప్రాయం. ఈ పత్రిక క్రీ॥శ 54-62 సం॥రాల మధ్యకాలంలో రాసి ఉండవచ్చును. ఈ పత్రికలో 104 వచనములు 4 అధ్యాయాలుగా విభజింపబడినాయి.

## ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక-అనుక్రమణిక

| అధ్యా. వచ | పాఠ్య సారాంశము |
|---|---|
| 1:1,2 | శుభ వచనములు |
| 1:3-8 | పౌలు కృతజ్ఞత - ఆనందము |
| 1:9-11 | ఫిలిప్పీయుల కొరకైన ప్రార్థన |
| 1:12-17 | పౌలు బంధకముల వలన ఫలితము |
| 1:18-20 | క్రీస్తు ప్రకటించబడుచున్నాడని పౌలు సంతోషించుట |
| 1:21-26 | జీవించుటయా? బ్రతుకుటయా? ఏది ఉత్తమము? |
| 1:27-30 | ప్రోత్సాహకరమైన హెచ్చరికలు |
| 2:1-4 | విధేయత కలిగి ఉండుట |
| 2:5-11 | క్రీస్తు యేసుకు కలిగిన మనస్సు |
| 2:12-18 | స్వరక్షణను కొనసాగించుకొనుట |
| 2:19-24 | తిమోతి |
| 2:25-30 | ఎపఫ్రొదితు |
| 3:1-6 | లోక సంబంధమైన ఆధిక్యతలను పౌలు స్వలముగా ఎంచుట |
| 3:7-16 | క్రీస్తుతో సమానానుభవము కలిగియుండవలెనని పౌలు ఆశ |
| 3:17-21 | తనను పోలి నడుచుకొనవలెనని పౌలు చెప్పుట-క్రీస్తు శత్రువులు |
| 4:1-9 | హెచ్చరికలు |
| 4:10-19 | ఫిలిప్పీయులు చూపిన ఆదరణకై పౌలు కృతజ్ఞత |
| 4:20-23 | ముగింపు మాటలు |

# THE EPISTLE OF PAUL TO PHILIPPIANS

### అపొస్తలుడైన పౌలు

## ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక

*The Philippians felt a very deep interest for the apostle. The scope of the epistle is to confirm them in the faith, to encourage them to walk as becomes the gospel of Christ, to caution them against judaizing teachers, and to express gratitude for their Christian bounty. This epistle is the only one, among those written by St. Paul, in which no censures are implied or expressed. Full commendation and confidence are in every part, and the Philippians are addressed with a peculiar affection, which every serious reader will perceive.*

## PHILIPPIANS 1

*The apostle offers up thanksgivings and prayers, for the good work of grace in the Philippians. (1-8)* Paul and Timotheus, the servants of Jesus Christ, to all the saints in Christ Jesus which are at Philippi, with the bishops and deacons: *2* Grace be unto you, and peace, from God our Father, and from the Lord Jesus Christ. 3 I thank my God upon every remembrance of you, *4* Always in every prayer of mine for you all making request with joy, *5* For your fellowship in the gospel from the first day until now; *6* Being confident of this very thing, that he which hath begun a good work in you will perform it until the day of Jesus Christ: 7 Even as it is meet for me to think this of you all, because I have you in my heart; inasmuch as both in my bonds, and in the defence and confirmation of the gospel, ye all are partakers of my grace. *8* For God is my record, how greatly I long after you all in the bowels of Jesus Christ

## 1వ అధ్యాయము

### శుభవచనములు

ఫిలిప్పీలో ఉన్న క్రీస్తుయేసునందలి సకల పరిశుద్ధులకును అధ్యక్షులకును పరిచారకులును క్రీస్తుయేసు దాసులైన పౌలును, తిమోతియును శుభమని చెప్పి వ్రాయునది- 2 మన తండ్రియైన దేవుని నుండియు ప్రభువైన యేసుక్రీస్తు నుండియు మీకు కృపయు సమాధామును కలుగును గాక.

### పౌలు కృతజ్ఞత ఆనందము

3. మొదటి దినము నుండి ఇది వరకు సువార్త విషయములో మీరు నాతో పాలివారై యుండుట చూచి, 4 మీలో ఈ సత్క్రియ నారంభించినవాడు యేసుక్రీస్తు దినము వరకు దానిని కొనసాగించునని రూఢిగా నమ్ముచున్నాను. 5 గనుక మీ అందరి నిమిత్తమును నేను



2



చేయు ప్రతి ప్రార్థనలో ఎల్లప్పుడును సంతోషముతో ప్రార్థన చేయుచు, 6 నేను మిమ్మును జ్ఞాపకము చేసుకొనినప్పుడెల్లను నా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. 7 నా బంధకములయందును, నేను సువార్త పక్షమున వాదించుటయందును దానిని స్థిరపరచుటయందును, మీరందరు ఈ కృపలో నాతో కూడా పాలివారై యున్నారు గనుక నేను మిమ్మును నా హృదయములో ఉంచుకొనియున్నాను. ఇందుచేత మీ అందరిని గూర్చి ఈలాగు తలంచుట నాకు ధర్మమే. 8 క్రీస్తు యేసుయొక్క దయారసమును బట్టి మీ అందరి మీద నేనెంత అపేక్ష కలిగియున్నానో దేవుడే నాకు సాక్షి.

*The highest honour of the most eminent ministers is, to be servants of Christ. And those who are not really saints on earth, never will be saints in heaven. Out of Christ, the best saints are sinners, and unable to stand before God. There is no peace without grace. Inward peace springs from a sense of Divine favour. And there is no grace and peace but from God our Father, the fountain and origin of all blessings. At Philippi the apostle was evil entreated, and saw little fruit of his labour; yet he remembers Philippi with joy. We must thank our God for the graces and comforts, gifts and usefulness of others, as we receive the benefit, and God receives the glory. The work of grace will never be perfected till the day of Jesus Christ, the day of his appearance. But we may always be confident God will perform his good work, in every soul wherein he has really begun it by regeneration; though we must not trust in outward appearances, nor in any thing but a new creation to holiness. People are dear to their ministers, when they receive benefit by their ministry. Fellow-sufferers in the cause of God should be dear one to another.*

*He expresses affection, and prays for them. (9-11)* And this I pray, that your love may abound yet more and more in knowledge and in all judgment; *10* That ye may approve things that are excellent; that ye may be sincere and without offence till the day of Christ; *11* Being filled with the fruits of righteousness, which are by Jesus Christ, unto the glory and praise of God.

### ఫిలిప్పీయులకొరకై పౌలు ప్రార్థన

9 మీరు శ్రేష్టమైన కార్యములను వివేచింపగలవారగుటకు మీ ప్రేమ తెలివితోను, సకల విధములైన అనుభవ జ్ఞానముతోను కూడినదై అంతకంతకు అభివృద్ధి పొందవలెననియు, 10 ఇందువలన దేవునికి మహిమయు స్తోత్రమును కలుగునట్లు, మీరు యేసుక్రీస్తు వలనైన నీతి ఫలములతో నిండుకొనిన వారై, 11 క్రీస్తు దినమునకు నిష్కపటులును నిర్దోషులును కావలెననియు ప్రార్థించుచున్నాను.

*Shall not we pity and love those souls whom Christ loves and pities? Those who abound in any grace, need to abound more. Try things which differ; that we may approve the things which are excellent. The truths and laws of Christ are excellent; and they recommend themselves as such to any attentive mind. Sincerity is that in which we should have our conversation in the world, and it is the glory of all our graces. Christians should not be apt to take offence, and should be very careful not to offend God or the brethren. The things which most honour God will most benefit us. Let us not leave it doubtful whether any good fruit is found in us or not. A small measure of Christian love, knowledge, and fruitfulness should not satisfy any.*

Fortifies them against being cast down at his sufferings. (12-20) *But I would ye should
understand, brethren, that the things which happened unto me have fallen out rather
unto the furtherance of the gospel; 13 So that my bonds in Christ are manifest in all the
palace, and in all other places; 14 And many of the brethren in the Lord, waxing
confident by my bonds, are much more bold to speak the word without fear. 15 Some
indeed preach Christ even of envy and strife; and some also of good will: 16 The one
preach Christ of contention, not sincerely, supposing to add affliction to my bonds:
17 But the other of love, knowing that I am set for the defence of the gospel. 18 What
then? notwithstanding, every way, whether in pretence, or in truth, Christ is preached;
and I therein do rejoice, yea, and will rejoice. 19 For I know that this shall turn to my
salvation through your prayer, and the supply of the Spirit of Jesus Christ, 20 According
to my earnest expectation and my hope, that in nothing I shall be ashamed, but that with
all boldness, as always, so now also Christ shall be magnified in my body, whether it be
by life, or by death.*

## పౌలు బంధకమువలన ఫలితములు

12 సహోదరులారా, నాకు సంభవించినవి సువార్త మరి ఎక్కువగా ప్రబలమగుటకే
సమకూడెనని మీరు తెలిసికొన గోరుచున్నాను. 13 ఏలాగనగా, నా బంధకములు క్రీస్తు
నిమిత్తమే కలిగినవని ప్రేతోర్యమను సేనలోని వారికందరికిని, తక్కినవారికందరికిని స్పష్ట
మాయెను. 14 మరియు సహోదరులైన వారిలో ఎక్కువమంది నా బంధకముల మూలముగా
ప్రభువునందు స్థిర విశ్వాసముగలవారై, నిర్భయముగా దేవుని వాక్యము బోధించుటకు
మరి విశేషధైర్యము తెచ్చుకొనిరి. 15 కొందరు అసూయచేతను కలహబుద్ధిచేతను,
మరికొందరు మంచి బుద్ధిచేతను క్రీస్తును ప్రకటించుచున్నారు. 16 వారైతే నా బంధకములతో
కూడా నాకు శ్రమ తోడుచేయవలెనని తలంచుకొని, శుద్ధ మనస్సుతో కాక కక్షతో క్రీస్తును
ప్రకటించుచున్నారు; 17 వీరైతే నేను సువార్త పక్షమున వాదించుటకు నియమింపబడి
యున్నానని యెరిగి, ప్రేమతో ప్రకటించుచున్నారు.

## క్రీస్తు ప్రకటింపబడుచున్నాడని పౌలు సంతోషము

18 అయిన నేమి? మిష చేతనేగాని సత్యముచేతనేగాని ఏవిధముచేతనైనను క్రీస్తు
ప్రకటింప బడుచున్నాడు. అందుకు నేను సంతోషించుచున్నాను, ఇక ముందును సంతోషింతును.
19 మరియు నేను ఏ విషయములోను సిగ్గుపడక ఎప్పటివలెనే ఇప్పుడును పూర్ణ ధైర్యముతో
బోధించుట వలన నా బ్రతుకు మూలముగానైనను సరే, చావుమూలముగానైనను సరే క్రీస్తు
నా శరీరమందు ఘనపరచబడునని. 20 నేను మిగుల అపేక్షించుచు నిరీక్షించుచున్న
ప్రకారముగా మీ ప్రార్థన వలనను, యేసుక్రీస్తు యొక్క ఆత్మ నాకు సమృద్ధిగా కలుగుట
వలనను ఆ ప్రకటన నాకు రక్షణార్థముగా పరిణమించునని నేనెరుగుదును.

*The apostle was a prisoner at Rome; and to take off the offence of the cross, he shows the wisdom and goodness of God in his sufferings. These things made him known, where he would never have otherwise been known; and led some to inquire after the gospel. He suffered from false friends, as well as from enemies. How wretched the temper of those who preached Christ out of envy and contention, and to add affliction to the bonds that oppressed this best of men! The apostle was easy in the midst of all.*



3



*Since our troubles may tend to the good of many, we ought to rejoice. Whatever turns to our salvation, is by the Spirit of Christ; and prayer is the appointed means of seeking for it. Our earnest expectation and hope should not be to be honoured of men, or to escape the cross, but to be upheld amidst temptation, contempt, and affliction. Let us leave it to Christ, which way he will make us serviceable to his glory, whether by labour or suffering, by diligence or patience, by living to his honour in working for him, or dying to his honour in suffering for him.*

*He stood prepared for glorifying Christ by life, or death. (21-26)* For
to me to live is Christ, and to die is gain. *22* But if I live in the flesh,
this is the fruit of my labour: yet what I shall choose I wot not. *23* For
I am in a strait betwixt two, having a desire to depart, and to be with
Christ; which is far better: *24* Nevertheless to abide in the flesh is
more needful for you. *25* And having this confidence, I know that I
shall abide and continue with you all for your furtherance and joy of
faith; *26* That your rejoicing may be more abundant in Jesus Christ
for me by my coming to you again.

## జీవించుటయా? బ్రతుకుటయా? ఏది ఉత్తమమైనది ?

21 నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే, చావైతే లాభము. 22 అయినను, శరీరముతో
నేను జీవించుటయే నాకున్న పనికి ఫలసాధనమైన యెడల నేనేమి కోరుకొందునో నాకు
తోచలేదు. 23 ఈ రెంటి మధ్యను ఇరుకున పడియున్నాను. నేను వెడలిపోయి, క్రీస్తుతో
కూడా ఉండవలెనని నాకు ఆశ యున్నది. అది నాకు మరి మేలు. 24 అయినను నేను
శరీరమునందు నిలిచియుండుట మిమ్మును బట్టి మరి అవసరమైయున్నది. 25 మరియు
ఇట్టి నమ్మకము కలిగి, నేను మరలా మీతో కలిసియుండుట చేత నన్ను గూర్చి క్రీస్తు
యేసుని యందు మీకున్న అతిశయము అధికమగునట్లు, 26 మీరు విశ్వాసమునందు
అభివృద్ధియు ఆనందమునుపొందు నిమిత్తము నేనుజీవించి మీ అందరితోను కలిసి
యుందునని నాకు తెలియును.

*Death is a great loss to a carnal, worldly man, for he loses all his earthly comforts and all his hopes; but to a true believer it is gain, for it is the end of all his weakness and misery. It delivers him from all the evils of life, and brings him to possess the chief good. The apostle's difficulty was not between living in this world and living in heaven; between these two there is no comparison; but between serving Christ in this world and enjoying him in another. Not between two evil things, but between two good things; living to Christ and being with him. See the power of faith and of Divine grace; it can make us willing to die. In this world we are compassed with sin; but when with Christ, we shall escape sin and temptation, sorrow and death, for ever. But those who have most reason to desire to depart, should be willing to remain in the world as long as God has any work for them to do. And the more unexpected mercies are before they come, the more of God will be seen in them.*

*Exhortations to zeal, and constancy in professing the gospel. (27-
30)* Only let your conversation be as it becometh the gospel of Christ:
that whether I come and see you, or else be absent, I may hear of
your affairs, that ye stand fast in one spirit, with one mind striving

together for the faith of the gospel; *28* And in nothing terrified by your adversaries: which is to them an evident token of perdition, but to you of salvation, and that of God. *29* For unto you it is given in the behalf of Christ, not only to believe on him, but also to suffer for his sake; *30* Having the same conflict which ye saw in me, and now hear to be in me.

## ప్రోత్సాహకరమైన హెచ్చరికలు

27 నేను వచ్చి మిమ్మును చూచినను, రాకపోయినను, మీరు ఏవిషయములోను ఎదిరించువారికి బెదరక అందరును ఒక్క భావముతో సువార్త విశ్వాస పక్షమున పోరాడుచు, ఏక మనస్సు గలవారై నిలిచియున్నారని, నేను మిమ్మును గూర్చి వినులాగున, మీరు క్రీస్తు సువార్తకు తగినట్లుగా ప్రవర్తించుడి. 28 అట్లు మీరు బెదరకుండుట వారికి నాశనమును మీకు రక్షణయును కలిగెననుటకు సూచనయైయున్నది. ఇది దేవుని వలన కలిగినదే. 29 ఏలయనగా, మీరు నాయందు చూచినట్టియు, నాయందున్నదని మీరిప్పుడు వినుచున్నట్టియు పోరాటము మీకును కలిగియున్నందున 30 క్రీస్తునందు విశ్వాసముంచుట మాత్రమే గాక ఆయన పక్షమున శ్రమ పడుటయు ఆయన పక్షమున మీకనుగ్రహింపబడెను.

*Those who profess the gospel of Christ, should live as becomes those who believe gospel truths, submit to gospel laws, and depend upon gospel promises. The original word "conversation" denotes the conduct of citizens who seek the credit, safety, peace, and prosperity of their city. There is that in the faith of the gospel, which is worth striving for; there is much opposition, and there is need of striving. A man may sleep and go to hell; but he who would go to heaven, must look about him and be diligent. There may be oneness of heart and affection among Christians, where there is diversity of judgment about many things. Faith is God's gift on the behalf of Christ; the ability and disposition to believe are from God. And if we suffer reproach and loss for Christ, we are to reckon them a gift, and prize them accordingly. Yet salvation must not be ascribed to bodily afflictions, as though afflictions and worldly persecutions deserved it; but from God only is salvation: faith and patience are his gifts.*

# PHILIPPIANS 2

*Exhortations to a kind, humble spirit and behaviour. (1-4)* If there be therefore any consolation in Christ, if any comfort of love, if any fellowship of the Spirit, if any bowels and mercies, *2* Fulfil ye my joy, that ye be likeminded, having the same love, being of one accord, of one mind. *3* Let nothing be done through strife or vainglory; but in lowliness of mind let each esteem other better than themselves. *4* Look not every man on his own things, but every man also on the things of others.

# 2వ అధ్యాయము

కావున క్రీస్తునందు ఏ హెచ్చరికయైనను, ప్రేమవలన ఆదరణయైనను, ఆత్మయందు ఏ సహవాసమైనను, ఏ దయారసమైనను, వాత్సల్యమైనను ఉన్న యెడల 2 మీరు ఏక మనస్సులగునట్లుగా ఏక ప్రేమ కలిగి, ఏకభావము కలవారుగా నుండి, ఒక్కదానియందే మనస్సుంచుచు నా సంతోషమును సంపూర్ణము చేయుడి.







## విధేయత కలిగి యుండుట

3 కక్షచేతనైనను, వృథాతిశయము చేతనైనను ఏమియు చేయక, వినయమైన మనస్సు గలవారై, ఒకనినొకడు తన కంటె యోగ్యుడని ఎంచుచు, 4 మీలో ప్రతివాడును తన సొంతకార్యములను మాత్రమే గాక ఇతరుల కార్యములను కూడా చూడవలెను.

*Here are further exhortations to Christian duties; to like-mindedness and lowly-mindedness, according to the example of the Lord Jesus. Kindness is the law of Christ's kingdom, the lesson of his school, the livery of his family. Several motives to brotherly love are mentioned. If you expect or experience the benefit of God's compassions to yourselves, be compassionate one to another. It is the joy of ministers to see people like-minded. Christ came to humble us, let there not be among us a spirit of pride. We must be severe upon our own faults, and quick in observing our own defects, but ready to make favourable allowances for others. We must kindly care for others, but not be busy-bodies in other men's matters. Neither inward nor outward peace can be enjoyed, without lowliness of mind.*

*The example of Christ. (5-11)5* Let this mind be in you, which was also in Christ Jesus: *6* Who, being in the form of God, thought it not robbery to be equal with God: *7* But made himself of no reputation, and took upon him the form of a servant, and was made in the likeness of men: *8* And being found in fashion as a man, he humbled himself, and became obedient unto death, even the death of the cross. *9* Wherefore God also hath highly exalted him, and given him a name which is above every name: *10* That at the name of Jesus every knee should bow, of things in heaven, and things in earth, and things under the earth; *11* And that every tongue should confess that Jesus Christ is Lord, to the glory of God the Father.

## క్రీస్తుయేసుకు కలిగిన మనస్సు – స్వసమర్పణము గూర్చిన సాదృశ్యము

5 క్రీస్తు యేసునకు కలిగిన ఈ మనస్సు మీరు కూడా కలిగియుండుడి. 6 ఆయన దేవుని స్వరూపము కలిగిన వాడైయుండి, దేవునితో సమానముగా నుండుట విడచిపెట్టకూడని భాగ్యమని ఎంచుకొనలేదు గాని, 7 మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్నుతానే రిక్తునిగా చేసుకొనెను. 8 మరియు ఆయన ఆకారమందు మనుష్యునిగా కనబడి, మరణము పొందునంతగా అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్ను తాను తగ్గించుకొనెను. 9 అందుచేతను పరలోకమందున్న వారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలో గాని 10 ప్రతి మోకాలును యేసు నామమున వంగునట్లును, 11 ప్రతి వాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును, ఆయనకు అనుగ్రహించెను.

*The example of our Lord Jesus Christ is set before us. We must resemble him in his life, if we would have the benefit of his death. Notice the two natures of Christ; his Divine nature, and human nature. Who being in the form of God, partaking the Divine*

*nature, as the eternal and only-begotten Son of God, Joh 1:1, had not thought it a robbery to be equal with God, and to receive Divine worship from men. His human nature; herein he became like us in all things except sin. Thus low, of his own will, he stooped from the glory he had with the Father before the world was. Christ's two states, of humiliation and exaltation, are noticed. Christ not only took upon him the likeness and fashion, or form of a man, but of one in a low state; not appearing in splendour. His whole life was a life of poverty and suffering. But the lowest step was his dying the death of the cross, the death of a malefactor and a slave; exposed to public hatred and scorn. The exaltation was of Christ's human nature, in union with the Divine. At the name of Jesus, not the mere sound of the word, but the authority of Jesus, all should pay solemn homage. It is to the glory of God the Father, to confess that Jesus Christ is Lord; for it is his will, that all men should honour the Son as they honour the Father, <u>john 5:23</u> . Here we see such motives to self-denying love as nothing else can supply. Do we thus love and obey the Son of God?*

*Diligence in the affairs of salvation, and to be examples to the world. (12-18) The apostle's purpose of visiting Philippi. (19-30)* Wherefore, my
beloved, as ye have always obeyed, not as in my presence only, but
now much more in my absence, work out your own salvation with fear
and trembling. *13* For it is God which worketh in you both to will and
to do of his good pleasure. 14 Do all things without murmurings and
disputings: *15* That ye may be blameless and harmless, the sons of
God, without rebuke, in the midst of a crooked and perverse nation,
among whom ye shine as lights in the world; *16* Holding forth the
word of life; that I may rejoice in the day of Christ, that I have not run
in vain, neither laboured in vain. *17* Yea, and if I be offered upon the
sacrifice and service of your faith, I joy, and rejoice with you all.
*18* For the same cause also do ye joy, and rejoice with me. *19* But I
trust in the Lord Jesus to send Timotheus shortly unto you, that I
also may be of good comfort, when I know your state. *20* For I have no
man likeminded, who will naturally care for your state. *21* For all seek
their own, not the things which are Jesus Christ's. *22* But ye know
the proof of him, that, as a son with the father, he hath served with
me in the gospel. *23* Him therefore I hope to send presently, so soon
as I shall see how it will go with me. *24* But I trust in the Lord that I
also myself shall come shortly. *25* Yet I supposed it necessary to
send to you Epaphroditus, my brother, and companion in labour, and
fellowsoldier, but your messenger, and he that ministered to my wants.
*26* For he longed after you all, and was full of heaviness, because
that ye had heard that he had been sick. *27* For indeed he was sick
nigh unto death: but God had mercy on him; and not on him only, but
on me also, lest I should have sorrow upon sorrow. *28* I sent him
therefore the more carefully, that, when ye see him again, ye may
rejoice, and that I may be the less sorrowful. *29* Receive him therefore
in the Lord with all gladness; and hold such in reputation: *30* Because
for the work of Christ he was nigh unto death, not regarding his life,
to supply your lack of service toward me.



<u>*5*</u>



## స్వరక్షణను కొనసాగించుకొనుట

12 కాగా నా ప్రియులారా, మీరెల్లప్పుడు విధేయులైయున్న ప్రకారము, నా యెదుట
ఉన్నప్పుడు మాత్రమే గాక మరి ఎక్కువగా నేను మీతో లేని ఈ కాలమందును, భయముతోను,
వణకుతోను, మీ సొంత రక్షణను కొనసాగించుకొనుడి. 13 ఎందుకనగా మీరు ఇచ్ఛయించు
టకును, కార్యసిద్ధి కలుగజేసుకొనుటకును, తన దయాసంకల్పము నెరవేరుటకై, మీలో
కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే. 14 మీరు మూర్ఖమైన వక్రజనము మధ్య నిరపరాధులును
నిష్కళంకులును అనింద్యులునైన దేవుని కుమారులగునట్లు, 15 సణుగులును
సంశయములును మాని, సమస్త కార్యములను చేయుడి. 16 అట్టి జనము మధ్యను మీరు
జీవవాక్యమును చేత పట్టుకొని, లోకమందు జ్యోతులవలె కనబడుచున్నారు. అందువలన
నేను వ్యర్థముగా పరుగెత్తలేదనియు, నేను పడిన కష్టము నిష్ప్రయోజనము కాలేదనియు
క్రీస్తు దినమున నాకు అతిశయ కారణము కలుగను, 17 మరియు మీ విశ్వాస యాగములోను
దాని సంబంధమైన సేవలోను నేను పానార్పణముగా పోయబడినను, నేనానందించి మీ
యందరితోను కూడా సంతోషింతును. 18 ఇటువలెనే మీరు కూడా ఆనందించి నాతో
సంతోషించుడి.

## తిమోతి

19 నేనును మీ క్షేమము తెలిసికొని ధైర్యము తెచ్చుకొను నిమిత్తము తిమోతిని
శీఘ్రముగా మీయొద్దకు పంపుటకు ప్రభువైన యేసు నందు నిరీక్షించుచున్నాను. 20 మీ
క్షేమము విషయమై నిజముగా చింతించువాడు, అతని వంటి వాడెవడును నా యొద్ద లేడు.
21 అందరును తమ సొంత కార్యములనే చూచుకొనుచున్నారు గాని యేసుక్రీస్తు కార్యములను
చూడరు. 22 అతని యోగ్యత మీరెరుగుదురు. తండ్రికి కుమారుడేలాగు సేవ చేయునో
ఆలాగే అతడు నాతో కూడా సువార్త వ్యాపకము నిమిత్తము సేవ చేసెను. 23 కాబట్టి
నాకేమి సంభవింపనైయున్నదో చూచిన వెంటనే అతనిని పంపవలెనని అనుకొనుచున్నాను.
24 నేనును శీఘ్రముగా వచ్చెదనని ప్రభువును బట్టి నమ్ముచున్నాను.

## ఎపఫ్రొదితు

25 మరియు నా సహోదరుడును, జతపని వాడును, నాతోడి యోధుడును, మీ
దూతయు నా అవసరమునకు ఉపచరించిన వాడైన ఎపఫ్రొదితును మీయొద్దకు పంపుట
అగత్యమని అనుకొంటిని. 26 అతడు రోగి ఆయెనని మీరు వింటిరి గనుక అతడు
మిమ్మునందరిని చూడ మిగుల ఆపేక్ష గలవాడై విచార పడుచుండెను. 27 నిజముగా
అతడు రోగియై చావుకు సిద్ధమై యుండెను గాని దేవుడతనిని కనికరించెను. అతనిని మాత్రమే
గాక నాకు దుఃఖముమీద దుఃఖము కలుగకుండుటకై నన్ను కూడా కనికరించెను. 28 కాబట్టి
మీరు అతనిని చూచి మరల సంతోషించు నిమిత్తమును నాకున్న దుఃఖము తగ్గు నిమిత్తమును
అతనిని మరి శీఘ్రముగా పంపితిని. 29 నా యెడల మీ ఉపచర్యలో ఉన్న కొదువను

తీర్చుటకై అతడు తన ప్రాణమునైనను లక్ష్యపెట్టక, 30 క్రీస్తు ప్రభువు యొక్క పని నిమిత్తము చావునకు సిద్ధమై యుండెను గనుక పూర్ణానందముతో ప్రభువునందు అతనిని చేర్చుకొని అట్టివారిని ఘనపరచుడి.

*We must be diligent in the use of all the means which lead to our salvation, persevering therein to the end. With great care, lest, with all our advantages, we should come short. Work out your salvation, for it is God who worketh in you. This encourages us to do our utmost, because our labour shall not be in vain: we must still depend on the grace of God. The working of God's grace in us, is to quicken and engage our endeavours. God's good-will to us, is the cause of his good work in us. Do your duty without murmurings. Do it, and do not find fault with it. Mind your work, and do not quarrel with it. By peaceableness; give no just occasion of offence. The children of God should differ from the sons of men. The more perverse others are, the more careful we should be to keep ourselves blameless and harmless. The doctrine and example of consistent believers will enlighten others, and direct their way to Christ and holiness, even as the light-house warns mariners to avoid rocks, and directs their course into the harbour. Let us try thus to shine. The gospel is the word of life, it makes known to us eternal life through Jesus Christ. Running, denotes earnestness and vigour, continual pressing forward; labouring, denotes constancy, and close application. It is the will of God that believers should be much in rejoicing; and those who are so happy as to have good ministers, have great reason to rejoice with them. It is best with us, when our duty becomes natural to us. Naturally, that is, sincerely, and not in pretence only; with a willing heart and upright views. We are apt to prefer our own credit, ease, and safety, before truth, holiness, and duty; but Timothy did not so. Paul desired liberty, not that he might take pleasure, but that he might do good. Epaphroditus was willing to go to the Philippians, that he might be comforted with those who had sorrowed for him when he was sick. It seems, his illness was caused by the work of God. The apostle urges them to love him the more on that account. It is doubly pleasant to have our mercies restored by God, after great danger of their removal; and this should make them more valued. What is given in answer to prayer, should be received with great thankfulness and joy.*

## PHILIPPIANS 3

*The apostle cautions the Philippians against judaizing false teachers, and renounces his own former privileges. (1-11)* Finally, my brethren, rejoice in the Lord. To write the same things to you, to me indeed is not grievous, but for you it is safe. *2* Beware of dogs, beware of evil workers, beware of the concision. *3* For we are the circumcision, which worship God in the spirit, and rejoice in Christ Jesus, and have no confidence in the flesh. 4 Finally, my brethren, rejoice in the Lord. To write the same things to you, to me indeed is not grievous, but for you it is safe. *2* Beware of dogs, beware of evil workers, beware of the concision. *3* For we are the circumcision, which worship God in the spirit, and rejoice in Christ Jesus, and have no confidence in the flesh. 9 And be found in him, not having mine own righteousness, which is of the law, but that which is through the faith of Christ, the righteousness which is of God by faith: *10* That I may know him, and



*6*



the power of his resurrection, and the fellowship of his sufferings, being made conformable unto his death; *11* If by any means I might attain unto the resurrection of the dead.

## 3వ అధ్యాయము

### లోక సంబంధమైన ఆధిక్యతలను పౌలు స్వల్పముగా నెంచుట

నా సహోదరులారా, అన్నిటికన్నా ముఖ్యముగా ప్రభువునందు ఆనందించుడి. 2 అదే సంగతులను వ్రాయుట నాకు కష్టమైనది కాదు కాని మీకు అది క్షేమకరము. 3 కుక్కల విషయమై జాగ్రత్తగా ఉండుడి. దుష్టులైన పనివారి విషయమై జాగ్రత్తగా వుండుడి. ఈ ఛేదన నాచరించు వారి విషయమై జాగ్రత్తగా నుండుడి. ఎందుకనగా శరీరమును ఆస్పదము చేసుకొనక దేవుని యొక్క ఆత్మ వలన ఆరాధించుచు, క్రీస్తు యేసు నందు అతిశయ పడుచున్న మనమే సున్నతి ఆచరించువారము. 4 కావలయునంటే నేను శరీరమునాస్పదము చేసికొన వచ్చును మరి ఎవడైనను శరీరమును ఆస్పదము చేసికొనదలచిన యెడల నేను మరి ఎక్కువగా చేసుకొనవచ్చును. 5 ఎనిమిదవ దినమున సున్నతి పొందితిని, ఇశ్రాయేలు వంశపువాడనై, బెన్యామీను గోత్రములో పుట్టి, హెబ్రీయుల సంతానమైన హెబ్రీయుడనై, ధర్మశాస్త్ర విషయము పరిసయ్యుడనై, 6 ఆసక్తి విషయము సంఘమును హింసించు వాడనై, ధర్మశాస్త్రము వలని నీతి విషయము అనింద్యుడనై యుంటిని.

### క్రీస్తుతో సమానానుభవము కలిగియుండువలెనని పౌలు ఆశ

7 అయినను ఏవేవి నాకు లాభకరముగా ఉండెనో వాటిని క్రీస్తు నిమిత్తము నష్టముగా ఎంచుకొంటిని. 8 నిశ్చయముగా నా ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అతి శ్రేష్టమైన జ్ఞానము నిమిత్తమై సమస్తమును నష్టముగా ఎంచుకొనుచున్నాను. 9 క్రీస్తును సంపాదించుకొని, ధర్మశాస్త్ర మూలమైన నా నీతిని గాక, క్రీస్తు నందలి విశ్వాసము వలననైన నీతి అనగా విశ్వాసమును బట్టి దేవుడు అనుగ్రహించు నీతి గలవాడనై ఆయనయందు అగపడు నిమిత్తమును, 10 ఏ విధము చేతనైనను మృతులలో నుండి నాకు పునరుత్థానము కలుగవలెనని, ఆయన మరణ విషయములో సమానానుభవము కలవాడనై, ఆయనను ఆయన పునరుత్థాన బలమును ఎరుగు నిమిత్తమును,ఆయన శ్రమలలో పాలివాడనగుట ఎట్టిదో ఎరుగు నిమిత్తమును. 11 సమస్తమును నష్టపరచుకొని వాటిని పెంటతో సమానముగా ఎంచుకొనుచున్నాను.

*Sincere Christians rejoice in Christ Jesus. The prophet calls the false prophets dumb dogs, isaiah 56:10 ; to which the apostle seems to refer. Dogs, for their malice against faithful professors of the gospel of Christ, barking at them and biting them. They urged human works in opposition to the faith of Christ; but Paul calls them evil-workers. He calls them the concision; as they rent the church of Christ, and cut it to pieces. The work of religion is to no purpose, unless the heart is in it, and we must worship God in the strength and grace of the Divine Spirit. They rejoice in Christ Jesus, not in mere outward enjoyments and performances. Nor can we too earnestly guard*

*against those who oppose or abuse the doctrine of free salvation. If the apostle would have gloried and trusted in the flesh, he had as much cause as any man. But the things which he counted gain while a Pharisee, and had reckoned up, those he counted loss for Christ. The apostle did not persuade them to do any thing but what he himself did; or to venture on any thing but that on which he himself ventured his never-dying soul. He deemed all these things to be but loss, compared with the knowledge of Christ, by faith in his person and salvation. He speaks of all worldly enjoyments and outward privileges which sought a place with Christ in his heart, or could pretend to any merit and desert, and counted them but loss; but it might be said, It is easy to say so; but what would he do when he came to the trial? He had suffered the loss of all for the privileges of a Christian. Nay, he not only counted them loss, but the vilest refuse, offals thrown to dogs; not only less valuable than Christ, but in the highest degree contemptible, when set up as against him. True knowledge of Christ alters and changes men, their judgments and manners, and makes them as if made again anew. The believer prefers Christ, knowing that it is better for us to be without all worldly riches, than without Christ and his word. Let us see what the apostle resolved to cleave to, and that was Christ and heaven. We are undone, without righteousness wherein to appear before God, for we are guilty. There is a righteousness provided for us in Jesus Christ, and it is a complete and perfect righteousness. None can have benefit by it, who trust in themselves. Faith is the appointed means of applying the saving benefit. It is by faith in Christ's blood. We are made conformable to Christ's death, when we die to sin, as he died for sin; and the world is crucified to us, and we to the world, by the cross of Christ. The apostle was willing to do or to suffer any thing, to attain the glorious resurrection of saints. This hope and prospect carried him through all difficulties in his work. He did not hope to attain it through his own merit and righteousness, but through the merit and righteousness of Jesus Christ.*

*Expresses earnest desire to be found in Christ; also his pressing on toward perfection; and recommends his own example to other believers. (12-21)12* Not as though I had already attained, either were already
perfect: but I follow after, if that I may apprehend that for which also
I am apprehended of Christ Jesus. *13* Brethren, I count not myself to
have apprehended: but this one thing I do, forgetting those things
which are behind, and reaching forth unto those things which are
before, *14* I press toward the mark for the prize of the high calling of
God in Christ Jesus.*15* Let us therefore, as many as be perfect, be
thus minded: and if in any thing ye be otherwise minded, God shall
reveal even this unto you. *16* Nevertheless, whereto we have already
attained, let us walk by the same rule, let us mind the same thing.
17 Brethren, be followers together of me, and mark them which walk
so as ye have us for an ensample. *18* (For many walk, of whom I have
told you often, and now tell you even weeping, that they are the
enemies of the cross of Christ: *19* Whose end is destruction, whose
God is their belly, and whose glory is in their shame, who mind earthly
things.) *20* For our conversation is in heaven; from whence also we
look for the Saviour, the Lord Jesus Christ: *21* Who shall change our
vile body, that it may be fashioned like unto his glorious body, according
to the working whereby he is able even to subdue all things unto
himself.





12 ఇదివరకే నేను గెలిచితినని యైనను, ఇదివరకే సంపూర్ణ సిద్ధి పొందితిననియైనను
నేను అనుకొనుట లేదు గాని, నేను దేని నిమిత్తము క్రీస్తుయేసు చేత పట్టబడితినో దానిని
పట్టుకొనవలెనని పరుగెత్తు చున్నాను. 13 సహోదరులారా, నేనిదివరకే పట్టుకొని యున్నానని
తలంచుకొనను. ఆయితే ఒకటి చేయుచున్నాను– వెనుక ఉన్నవి మరచి, వాటిని లక్ష్యపెట్టక
ముందున్న వాటి కొరకై వేగిర పడుచు, 14 క్రీస్తుయేసు నందు దేవుని ఉన్నత పిలుపునకు
కలుగు బహుమానమును పొందవలెనని, గురి యొద్దకే పరుగెత్తుచున్నాను. 15 కాబట్టి
మనలో సంపూర్ణులమైన వారమందరము ఈ తాత్పర్యమే కలిగియుందము. అప్పుడు దేని
గూర్చియైనను మీకు వేరు తాత్పర్యము కలిగి యున్నయెడల అదియు దేవుడు మీకు బయలు
పరచును. 16 అయినను ఇప్పటివరకు మనకు లభించినదాని బట్టియే క్రమముగా
నడచుకొందము.

## తనను పోలి నడచుకొనవలెనని పౌలు చెప్పుట

17 సహోదరులారా, మీరు నన్ను పోలి నడచుకొనుడి; మేము మీకు మాదిరియై
యున్న ప్రకారము నడుచుకొనువారిని గురి పెట్టి చూడుడి.

## క్రీస్తు సిలువకు శత్రువులు

18 అనేకులు క్రీస్తు సిలువకు శత్రువులుగా నడుచుకొనుచున్నారు; వీరిని గూర్చి
మీతో అనేక పర్యాయములు చెప్పి ఇప్పుడును ఏడ్చుచు చెప్పుచున్నాను. 19 నాశనమే వారి
అంతము, వారి కడుపే వారి దేవుడు. వారు తాము సిగ్గుపడవలసిన విషయములకై వారు
అతిశయపడుచున్నారు, భూ సంబంధమైన వాటి యందే మనస్సు నుంచుచున్నారు. 20 మన
పౌరస్థితి పరలోకమందున్నది; అక్కడ నుండి ప్రభువైన యేసుక్రీస్తు అను రక్షకుని నిమిత్తము
కనిపెట్టుకొని యున్నాము. 21 సమస్తమును తనకు లోపరచుకొనజాలిన శక్తిని బట్టి ఆయన
మన దీన శరీరమును తన మహిమ గల శరీరమునకు సమరూపము గల దానిగా మార్చును.

*This simple dependence and earnestness of soul, were not mentioned as if the apostle had gained the prize, or were already made perfect in the Saviour's likeness. He forgot the things which were behind, so as not to be content with past labours or present measures of grace. He reached forth, stretched himself forward towards his point; expressions showing great concern to become more and more like unto Christ. He who runs a race, must never stop short of the end, but press forward as fast as he can; so those who have heaven in their view, must still press forward to it, in holy desires and hopes, and constant endeavours. Eternal life is the gift of God, but it is in Christ Jesus; through his hand it must come to us, as it is procured for us by him. There is no getting to heaven as our home, but by Christ as our Way. True believers, in seeking this assurance, as well as to glorify him, will seek more nearly to resemble his sufferings and death, by dying to sin, and by crucifying the flesh with its affections and lusts. In these things there is a great difference among real Christians, but all know something of them. Believers make Christ all in all, and set their hearts upon another world. If they differ from one another, and are not of the same judgment in lesser matters, yet they must not judge one another; while they all meet now in Christ, and hope to meet shortly*

*in heaven. Let them join in all the great things in which they are agreed, and wait for further light as to lesser things wherein they differ. The enemies of the cross of Christ mind nothing but their sensual appetites. Sin is the sinner's shame, especially when gloried in. The way of those who mind earthly things, may seem pleasant, but death and hell are at the end of it. If we choose their way, we shall share their end. The life of a Christian is in heaven, where his Head and his home are, and where he hopes to be shortly; he sets his affections upon things above; and where his heart is, there will his conversation be. There is glory kept for the bodies of the saints, in which they will appear at the resurrection. Then the body will be made glorious; not only raised again to life, but raised to great advantage. Observe the power by which this change will be wrought. May we be always prepared for the coming of our Judge; looking to have our vile bodies changed by his Almighty power, and applying to him daily to new-create our souls unto holiness; to deliver us from our enemies, and to employ our bodies and souls as instruments of righteousness in his service.*

# PHILIPPIANS 4

*The apostle exhorts the Philippians to stand fast in the Lord. (1)
Gives directions to some, and to all in general. (2-9)* Therefore, my brethren
dearly beloved and longed for, my joy and crown, so stand fast in the
Lord, my dearly beloved. *2* I beseech Euodias, and beseech Syntyche,
that they be of the same mind in the Lord. *3* And I intreat thee also,
true yokefellow, help those women which laboured with me in the
gospel, with Clement also, and with other my fellowlabourers, whose
names are in the book of life. *4* Rejoice in the Lord alway: and again I
say, Rejoice. *5* Let your moderation be known unto all men. The Lord
is at hand. *6* Be careful for nothing; but in every thing by prayer and
supplication with thanksgiving let your requests be made known unto
God. *7* And the peace of God, which passeth all understanding, shall
keep your hearts and minds through Christ Jesus. *8* Finally, brethren,
whatsoever things are true, whatsoever things are honest, whatsoever
things are just, whatsoever things are pure, whatsoever things are
lovely, whatsoever things are of good report; if there be any virtue,
and if there be any praise, think on these things. *9* Those things,
which ye have both learned, and received, and heard, and seen in me,
do: and the God of peace shall be with you.

## 4వ అధ్యాయము

### హెచ్చరికలు

కావున నేనపేక్షించు నా ప్రియ సహోదరులారా, నా ఆనందమును, నా కిరీటమునై
యున్న నా ప్రియులారా, ఇట్లు ప్రభువునందు స్థిరులై యుండుడి. 2 ప్రభువు నందు ఏక
మనస్సుగల వారై యుండుడని యువొదియను, సుంటుకేను బతిమాలు కొనుచున్నాను. 3 అవును,
నిజమైన సహకారీ ఆ స్త్రీలు క్లెమెంతుతోను నా ఇతర సహకారులతోను సువార్తపనిలో నాతో
కూడా ప్రయాస పడినవారు గనుక వారికి సహాయము చేయుమని నిన్ను వేడుకొనుచున్నాను.
ఆ సహకారుల పేర్లు జీవగ్రంథమందు వ్రాయబడియున్నవి. 4 ఎల్లప్పుడును ప్రభువునందు
ఆనందించుడి. మరల చెప్పుదును ఆనందించుడి. 5 మీ మృదుత్వమును, సహనమును



*8*



సకలజనులకు తెలియబడనియ్యుడి, ప్రభువు సమీపముగా ఉన్నాడు. 6 దేనిని గూర్చియు
చింతపడకుడి, గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనల చేత కృతజ్ఞతా పూర్వకముగా
మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. 7 అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని
సమాధానము యేసుక్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలి
యుండును. 8 మెట్టుకు సహోదరులారా, ఏ యోగ్యతయైనను మెప్పైనను ఉండిన యెడల,
ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్య
మైనవో, ఏవి ఖ్యాతిగలవో వాటి మీద ధ్యానముంచుకొనుడి. 9 మరియు మీరు నావలన
ఏమి నేర్చుకొని అంగీకరించితిరో నాయందున్నట్టుగా ఏవి వింటిరో ఏవి చూచితిరో, అట్టి
వాటిని చేయుడి; అప్పుడు సమాధాన కర్తయగు దేవుడు మీకు తోడైయుండును.

*The believing hope and prospect of eternal life, should make us steady and constant in our Christian course. There is difference of gifts and graces, yet, being renewed by the same Spirit, we are brethren. To stand fast in the Lord, is to stand fast in his strength, and by his grace.Verses 2-9 Let believers be of one mind, and ready to help each other. As the apostle had found the benefit of their assistance, he knew how comfortable it would be to his fellow-labourers to have the help of others. Let us seek to give assurance that our names are written in the book of life. Joy in God is of great consequence in the Christian life; and Christians need to be again and again called to it. It more than outweighs all causes for sorrow. Let their enemies perceive how moderate they were as to outward things, and how composedly they suffered loss and hardships. The day of judgment will soon arrive, with full redemption to believers, and destruction to ungodly men. There is a care of diligence which is our duty, and agrees with a wise forecast and due concern; but there is a care of fear and distrust, which is sin and folly, and only perplexes and distracts the mind. As a remedy against perplexing care, constant prayer is recommended. Not only stated times for prayer, but in every thing by prayer. We must join thanksgivings with prayers and supplications; not only seek supplies of good, but own the mercies we have received. God needs not to be told our wants or desires; he knows them better than we do; but he will have us show that we value the mercy, and feel our dependence on him. The peace of God, the comfortable sense of being reconciled to God, and having a part in his favour, and the hope of the heavenly blessedness, are a greater good than can be fully expressed. This peace will keep our hearts and minds through Christ Jesus; it will keep us from sinning under troubles, and from sinking under them; keep us calm and with inward satisfaction. Believers are to get and to keep a good name; a name for good things with God and good men. We should walk in all the ways of virtue, and abide therein; then, whether our praise is of men or not, it will be of God. The apostle is for an example. His doctrine and life agreed together. The way to have the God of peace with us, is to keep close to our duty. All our privileges and salvation arise in the free mercy of God; yet the enjoyment of them depends on our sincere and holy conduct. These are works of God, pertaining to God, and to him only are they to be ascribed, and to no other, neither men, words, nor deeds.*

*Expresses contentment in every condition of life. (10-19)* But I
rejoiced in the Lord greatly, that now at the last your care of me hath
flourished again; wherein ye were also careful, but ye lacked

opportunity. *11* Not that I speak in respect of want: for I have learned, in whatsoever state I am, therewith to be content. *12* I know both how to be abased, and I know how to abound: every where and in all things I am instructed both to be full and to be hungry, both to abound and to suffer need. *13* I can do all things through Christ which strengtheneth me. *14* Notwithstanding ye have well done, that ye did communicate with my affliction. *15* Now ye Philippians know also, that in the beginning of the gospel, when I departed from Macedonia, no church communicated with me as concerning giving and receiving, but ye only. *16* For even in Thessalonica ye sent once and again unto my necessity. *17* Not because I desire a gift: but I desire fruit that may abound to your account. *18* But I have all, and abound: I am full, having received of Epaphroditus the things which were sent from you, an odour of a sweet smell, a sacrifice acceptable, wellpleasing to God. *19* But my God shall supply all your need according to his riches in glory by Christ Jesus.

## ఫిలిప్పీయులుచూపిన ఆదరణకై పౌలు కృతజ్ఞత

10 నన్ను గూర్చి మీరిన్నాళ్ళకు మరల యోచన చేయసాగితిరని ప్రభువునందు మిక్కిలి సంతోషించితిని. ఆ విషయములో మీరు యోచన చేసి యుంటిరి గాని తగిన సమయము దొరకకపోయెను. 11 నాకు కొదువ కలిగినందున నేనీలాగు చెప్పుటలేదు; నేనే స్థితిలోఉన్నను ఆ స్థితిలో సంతృప్తి గలిగి యుండ నేర్చుకొని యున్నాను. 12 దీన స్థితిలో ఉండ నెరుగుదును, సంపన్నస్థితిలో ఉండ నెరుగుదును; ప్రతి విషయములోను అన్ని కార్యములలోను కడుపు నిండియుండుటకును, ఆకలిగొని యుండుటకును, సమృద్ధి కలిగి యుండుటకును, లేమిలో ఉండుటకును నేర్చుకొని యున్నాను. 13 నన్ను బలపర్చువాని యందే నేను సమస్తమును చేయగలను. 14 అయినను నా శ్రమలో మీరు పాలు పుచ్చుకొనినది మంచి పని. 15 ఫిలిప్పీయులారా, సువార్తను నేను బోధింప నారంభించి మాసిదోనియలో నుండి వచ్చినప్పుడు, ఇచ్చు విషయములోను, పుచ్చుకొను విషయములోను మీరు తప్ప మరి ఏ సంఘము వారును నాతో పాలివారు కాలేదని మీకే తెలియును. 16 ఏలయనగా థెస్సలొనీకలో కూడా మీరు మాటి మాటికి నా అవసరము తీర్చుటకు సహాయము చేసితిరి. 17 నేను ఈవిని అపేక్షించి ఈలాగు చెప్పుట లేదు గాని మీ లెక్కకు విస్తార ఫలము రావలెనని అపేక్షించి చెప్పుచున్నాను. 18 నాకు సమస్తమును సమృద్ధిగా కలిగియున్నది. మీరు పంపిన వస్తువులు ఎపఫ్రొదితు వలన పుచ్చుకొని ఏమియు కొదువ లేకయున్నాను. అవి మనోహరమైన సువాసనయు దేవునికి ప్రీతికరమును ఇష్టమునైన యాగమునై యున్నవి. 19 కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసు నందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును.

*It is a good work to succour and help a good minister in trouble. The nature of true Christian sympathy, is not only to feel concern for our friends in their troubles, but to do what we can to help them. The apostle was often in bonds, imprisonments, and necessities; but in all, he learned to be content, to bring his mind to his condition, and*



9



*make the best of it. Pride, unbelief, vain hankering after something we have not got, and fickle disrelish of present things, make men discontented even under favourable circumstances. Let us pray for patient submission and hope when we are abased; for humility and a heavenly mind when exalted. It is a special grace to have an equal temper of mind always. And in a low state not to lose our comfort in God, nor distrust his providence, nor take any wrong course for our own supply. In a prosperous condition not to be proud, or secure, or worldly. This is a harder lesson than the other; for the temptations of fulness and prosperity are more than those of affliction and want. The apostle had no design to urge them to give more, but to encourage such kindness as will meet a glorious reward hereafter. Through Christ we have grace to do what is good, and through him we must expect the reward; and as we have all things by him, let us do all things for him, and to his glory.*

He concludes with prayer to God the Father, and his usual blessing. (20-23) *Now unto God and our Father be glory for ever and ever. Amen. 21 Salute every saint in Christ Jesus. The brethren which are with me greet you. 22 All the saints salute you, chiefly they that are of Caesar's household. 23 The grace of our Lord Jesus Christ be with you all. Amen.*

## ముగింపు మాటలు

20 మన తండ్రియైన దేవునికి యుగ యుగములకు మహిమ కలుగును గాక ! ఆమేన్. 21 ప్రతి పరిశుద్ధునికి క్రీస్తుయేసు నందు వందనములు చెప్పుడి. 22 నాతో కూడా నున్న సహోదరులందరును మీకు వందనములు చెప్పుచున్నారు. పరిశుద్ధులందరును ముఖ్యముగా కైసరు ఇంటివారిలో ఉన్న పరిశుద్ధులును మీకు వందనములు చెప్పుచున్నారు. 23 ప్రభువైన యేసుక్రీస్తు కృప మీ ఆత్మతో ఉండును గాక.

*The apostle ends with praises to God. We should look upon God, under all our weakness and fears, not as an enemy, but as a Father, disposed to pity us and help us. We must give glory to God as a Father. God's grace and favour, which reconciled souls enjoy, with the whole of the graces in us, which flow from it, are all purchased for us by Christ's merit, and applied by his pleading for us; and therefore are justly called the grace of our Lord Jesus Christ.*